RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | బుధవారం | 06 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 287 | పేజీలు : 4 | వెల : 5/-

## లంచం తీసుకునే వాళ్లను రక్షించలేం!



4లో

# రేవంత్‌కు ఎఫెక్టేనా..?



## ఓటుకు నోటు కేసుతో ముప్పుతప్పదా?

## సుప్రీంకోర్టు తీర్పుతో చర్చకు దారి

హైదరాబాద్ , ప్రభాతసూర్యుడు : మన దేశం లోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా సరే లంచాలు తీసుకోవడమనేది నేరం. కానీ వాటిని తీసుకోకుండా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయ-ంలేరు. అలాంటివారిని పట్టుకునేందుకు ఏసీబీ లాంటి వ్యవస్థలున్నాయి. మరి లంచాలు తీసుకునే రాజకీయ నాయకులను పట్టుకునేందుకు ఎలాంటి వ్యవస్థలూ మన దేశంలో లేవు. అందుకే రాజకీయ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. అడ్డగోలుగా సంపాదిస్తుంటారు. వ్యవస్థలను తమ చేతుల్లో పెట్టుకుంటారు. ఈ నేపథ్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలకు లంచం కేసులో రాజ్యాంగ రక్షణ కల్పించలేమని సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. వాస్తవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు వ్యవహారం, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో ఎదుర్కొంటున్నది కూడా అలాంటి కేసే. ఆమధ్య పార్లమెంట్లో ప్రశ్నలు అడిగినందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఎదుర్కొన్న ఆరోపణలు కూడా అలాంటివే. సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించడంతో ఒకరకంగా రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుకు షాక్ తగిలినట్టయింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్ర చూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం సోమవారం ఎంపీ, ఎమ్మెల్యేల లంచం కేసులో కీలక తీర్పు ప్రకటించింది. దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కేసులో ఇమ్యూ నిటీ కల్పిస్తూ గతంలో మెజారిటీ న్యాయవాదులు తీర్పు ఇచ్చారు. అయితే తీర్పును చంద్ర చూడ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం కొట్టేసింది."శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు

మిగతా 2వ పేజీలో...

### ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

# కుటుంబపాలన

## సంగారెడ్డి సభలో ప్రధాని మోడీ





సంగారెడ్డి - ప్రభాతసూర్యుడు : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటేల్ గూడలో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప సభ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ప్రధాని మాట్లాడుతూ దేశంలో కుటుంబ పార్టీలకు చరమగీతం పలకండి. దేశం కోసం పనిచేసే పార్టీ బిజెపి. నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి బిజెపి హ్యాట్రిక్ సాధించబోతోంది. మోడీ గ్యారెంటీ ఇచ్చారంట కచ్చితంగా అది జరగాల్సిందే జరిగి

మిగతా 2వ పేజీలో...

### 9వేల కోట్ల పనులకు శ్రీకారం

తెలంగాణ పర్యటనలో భాగంగా పటాన్ చెరు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 9 వేల కోట్ల రూపాయల విలువైన ప్రా-జెక్టులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. రెండోరోజు తెలంగాణలో పర్యటిస్తున్న

మిగతా 2లో...

### విన్నపాలు వినవలె..

రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు, అనుమతులు, నిధులపై విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించాలని

మిగతా 3లో...

## బీఆర్ఎస్, బీఎస్పీ దోస్తీ



హైదరాబాద్-ప్రభాతసూర్యుడు : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెల్లడించారు. మంగళవారం నాడు అయన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మాట్టాడుతూ చాలా అంశంలో కలిసి పని చేశాం. రేపు ఎన్ని సీట్లు పోటీ చేయాలని అనేది నిర్ణయం తీసుకుంటాం. మా-యావతి తో ఇంకా మాట్లాడలేదు. కేవలం ఆర్ యస్ ప్రవీణ్ మాత్రమే మాట్లాడారని అన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు కేసీఆర్‌ను కలిసినందుకు ఆనందంగా ఉంది. సెక్యులరిజం ప్రమాదంలో ఉన్నది. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుంది. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కూడా కుట్ర చేస్తోంది. లౌకికత్వాన్ని నిరంతరం కాపాడిన కేసీఆర్‌తో కలిసి.. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం. మాయావతి ఆశీస్సులతో ముందుకు వెళ్తాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముప్పు నుంచి తెలంగాణను కాపాడేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించాం. తప్పకుండా సీట్ల సర్దుబాటు చేసుకుని తర్వాత

మిగతా 3లో...

# గులాబీ వలసలు ఆగేదెలా

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసల వరద కొనసాగుతోంది. పార్టీ అస్థిత్వానికే గండి పడిందా అంటూ బీఆర్ఎస్ శ్రేణులే చర్చించుకునేలా పరిస్థితి మారిపోయింది. గండి పూడ్చడానికి బదులు వలసల ప్రవాహాన్ని పార్టీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అలా చూస్తూ ఊరుకోవడాన్ని చూస్తుంటే తండ్రీ కొడుకులిద్దరూ చేతులెత్తేశారా అని పరిశీలకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 2014, 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఆ రెండు సందర్భాలలోనూ కూడా బీఆర్ఎస్ లోకి వలసలు ఇదే స్థాయిలో ఉన్నాయి. ఏకంగా శాసనసభా పక్షాలనే విలీనం చేసుకున్న చరిత్ర ఆ పార్టీది. కానీ 2023 ఎన్నికల తరువాత ఆ పార్టీ పరిస్థితి పూర్తిగా రివర్స్ అయ్యింది. అధినేత, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెప్పినా కూడా ఆ పార్టీ



నేతలే కాదు, క్యాడర్ కూడా ఖాతరు చేయని పరిస్థితి కనిపిస్తోంది. అసలు కేసీఆర్ నాయకత్వంపై ధిక్కారం పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ కు మార్చిన నాడే మొదలైందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక 2023 ఎన్నికలలో పార్టీ ఓటమి తరువాత పార్టీపై కేసీఆర్, కేటీఆర్ పూర్తిగా పట్టు కోల్పోయారని అంటున్నారు. నిన్న మొన్నటి

మిగతా 4లో...

### వెళ్లే వారిని ఆపొద్దు



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. తనను సిరిసిల్ల నుంచి ఐదో సారి నన్ను గెలిపించినందుకు

మిగతా 3లో...




### కాజీపేట రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

వరంగల్ - ప్రభాతసూర్యుడు : వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ లో అగ్నిప్రమాదం జరిగింది. కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఆగివున్న రైలులో మంటలు చెలరేగడంతో అక్కడంతా భయాందోళన వాతావరణం నెలకొంది. మంటలతో పాటు భారీగా పొగ అలుముకుంది. ఆ ప్రాంత మంతా చీకటి మయం అయ్యింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తం అయ్యారు. మంటలు చెలరేగిన బోగీ వద్దకు వెళ్లారు. మంటలను అదుపు చేశారు. ఆగివున్న రైలు బోగీలో మంటలు

మిగతా 3లో...

# తెరమీదకు తుమ్మిడిహట్టి

ఆదిలాబాద్, ప్రభాతసూర్యుడు : మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి.. అన్నారం బ్యారేజ్ వద్ద ఇసుక మేటలు వేస్తోంది. సుందిళ్ల బ్యారేజీ సురక్షితం కాదని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించారు. అంతకుముందు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించి, అధికారుల సమక్షంలో అక్కడి పరిస్థితిని వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాళేశ్వరంపరిస్థితి ఏంటి? లక్షల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఆ ఎత్తిపోతల పథకం వృధా నేనా? అలాంటప్పుడు ఆ పంట పొలాలకు నీరు ఎలా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన సమాధానాలు రాలేదు.ఇప్పటికే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద నాలుగు నెలలు క్రాఫ్ హాలిడే ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీటిపారుదల శాఖ అధికారులు కూడా అవే సంకేతాలు ఇచ్చారు. మరోవైపు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం



ఎత్తిపోతల పథకాన్ని నాశనం చేస్తున్నదని మండిపడుతోంది. ఇలాంటి క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ముందు ఒక సంచలన ప్రకటన చేశారు.గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. దానివల్ల మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ క్రమంలో దానిని ఏం చేయాలనేది అంతుపట్టడం లేదు. నిపుణుల సూచన ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మిస్తాం. దీని ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీనికోసం మీ సహకారం కావాలని" రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ప్రధానమంత్రి పర్యటించిన నేపథ్యంలో.. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ఆయన ముందు ఉంచారు. దానికి ప్రధానమంత్రి ఎస్ అని చెప్పలేదు. అలాగని నో అని కూడా అనలేదు..

మిగతా 2లో...



### బయటపడుతున్న గొర్రెల బాగోతాలు...

మహబూబ్‌నగర్, ప్రభాతసూర్యుడు : గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గొర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన విషయం తెలిసిందే.గొర్రెల పంపిణీ కేసులో మరో కుంభకోణం బయటపడింది. లోలోన కంపెనీ బాగోతాలు బట్టబయలయ్యాయి. లోలోన కంపెనీ ప్రభుత్వ స్కీముకే గండి కొట్టేలా బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్కీములో యూనిట్ కాస్ట్ పెంచకుండా ఎంట్రీ ఇచ్చింది లోలోన కంపెనీ. రూ.20 వేలు ఆఫర్ అని, లాభం పొందవచ్చని లోలోన ఆఫర్స్ ఇచ్చిందిబోగస్ కంపెనీ లోలోన బ్రోచర్స్ బయటకు వచ్చాయి. ఎలాంటి మార్గదర్శకాలు,

మిగతా 3లో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## నాచారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం

**మేడ్చల్ - ప్రభాతసూర్యుడు :** నాచారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. శ్రీకర పెస్టిసైడ్స్ పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసిపడడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైరింజన్ లతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు తెలుపుతున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.



# మోడీ దెబ్బకు దిగొచ్చిన గూగుల్

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** ఓ మెగా ప్రొడ్యూసర్ కు సంబంధించిన ఓటీటీ ని ప్లే స్టోర్ నుంచి గూగుల్ తొలగించిందని.. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆ మెగా ప్రొడ్యూసర్ తల పట్టుకున్నాడని.. అంతేకాదు ఆ ఓటీటీ సంస్థ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. సాంకేతిక కారణాలవల్ల ఇబ్బంది కలుగుతోందని, ఇందుకు చింతిస్తున్నామని సబ్ స్క్రైబర్లతో వాపోయింది. త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించింది. పేరుకైతే అలా ప్రకటించింది కానీ ఆ సమస్యకు పరిష్కారం తన చేతిలో లేదని కూడా ఆ సంస్థకు తెలుసు. కానీ అలా చెప్పక తప్పదు..వాస్తవానికి సదరు మెగా ప్రొడ్యూసర్ అప్పటికే మరికొన్ని సంస్థలతో కలిసి గూగుల్ పై సుప్రీంకోర్టులో పోరాడుతున్నాడు. ఆ కేసు తీర్పు రాకముందే గూగుల్ ఆ యాప్స్ ను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. సర్వీసు రుసుము చెల్లిస్తేనే ప్లే స్టోర్ లో ఉంచుతామని ప్రకటించింది.

ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గూగుల్ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ స్టార్టప్ కంపెనీల యాప్ లను తొలగించడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఈ చర్యను తాము ఎట్టి పరిస్థితుల్లో సానుకూలంగా స్వీకరించలేమని అన్నారు. ప్రధాని అలా ప్రకటించిన వెంటనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు."ఆర్థిక వ్యవస్థలో స్టార్టప్ రంగం మాకు అత్యంత కీలకం. వాటి భవితవ్యాన్ని ఒక సాంకేతిక సంస్థ చేతికి వదిలిపెట్టలేం.

అవసరమైతే స్టార్టప్ లకు అండగా నిలుస్తామని" ప్రకటించడంతో ఆ మెగా ప్రొడ్యూసర్ ప్రాణం లేచి వచ్చినట్టయింది. ఎందుకంటే ఆయన కోవిడ్ కంటే ముందు ఏర్పాటుచేసిన ఓటీటీ సంస్థ నష్టాల్లో ఉంది. దానిని అమ్మాలని ఈ మధ్య ఆయన తెగ ప్రయత్నాలు



చేస్తున్నారు. కాకపోతే బేరం కుదరడం లేదు. అందువల్లే ఆ ప్రక్రియ ఆగిపోతోంది.మరోవైపు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్స్ ను తొలగించిన నేపథ్యంలో సోమవారం ఆ కంపెనీ ప్రతినిధులతో కేంద్రం చర్చలు నిర్వహిస్తోంది.

ప్రస్తుతం సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. కాగా ఇటీవల గూగుల్ సంస్థ పది యాప్ లను ప్లే స్టోర్ నుంచి తొలగించింది.

ముస్లిం మాట్రిమోనీ, ఇన్ఫో ఎడ్జ్ కు చెందిన జీవన్ సాథి, క్రిస్టియన్ మాట్రిమోనీ, భారత్ మాట్రిమోనీ, నౌకరి, నౌకరి రిక్రూటర్, నౌకరీ గల్ఫ్, శిక్ష యాప్, 99 ఎకర్స్, ఆహా వంటి వాటిని తొలగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్చరికలతో మళ్లీ వాటిని గూగుల్ ప్లే స్టోర్లో పునరుద్ధరించింది. అయితే గూగుల్ సర్వీస్ రుసుములు వసూలు చేయడాన్ని మ్యాట్రిమోనీ డాట్ కాం, ఇన్ఫో ఎడ్జ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, ఆహా వంటి సంస్థలు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. ప్రస్తుతం ఈ కేసు కు సంబంధించి త్వరలో విచారణ జరగనుంది.

కాగా, ఇప్పటికే గూగుల్ ప్రకటనల ఆదాయంలో వివక్ష చూపుతోందని మధ్య ప్రాచ్య దేశాలకు చెందిన కొన్ని మీడియా సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఆ సంస్థలు అక్కడి కోర్టును ఆశ్రయించగా.. గూగుల్ సంస్థకు భారీగా జరిమానా విధించిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**అబ్దుల్లాపూర్‌మెట్ - ప్రభాతసూర్యుడు :** ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్దుల్లాపూర్ మెట్ తహ సిల్దార్ రవీంద్ర దత్తు హెచ్చరించారు. మండల పరిధి లోని బాటసింగారం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 319 లోని భూదాన్ భూముల్లో వెలసిన అక్రమంగా కట్టడాలను తహసిల్దార్ రవీంద్ర దత్తు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మంగళవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా రవీంద్ర దత్తు మాట్లాడుతూ.. ప్రభుత్వ కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## 9వేల కోట్ల పనులకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుగా సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంగారెడ్డిలో పర్యటించి పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సంగారెడ్డి లోని పటాన్ చెరు చేరుకున్నారు. అక్కడ వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.సంగారెడ్డిలో రూ. 9000 కోట్లకుపైగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. 1298 కోట్లతో సంగారెడ్డి చౌరాస్తా నుంచి మదీనా గూడ వరకు ఏర్పాటు చేసిన ఆరు వరుసల జాతీయ రహదారి ప్రారంభించారు. 399 కోట్లతో మెదక్-ఎల్లారెడ్డి మధ్య 2 లైన్ల హైవేను జాతికి అంకితం చేశారు. 3338 కోట్లతో నిర్మించిన పారాదీప్- హైదరాబాద్ గ్యాస్‌పైప్‌లైన్ ప్రారంభించారు. తర్వాత నాలుగు వందల కోట్లతో చేపట్టే సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్టార్ట్ చేశారు. 1409 కోట్లతో నిర్మించిన కంది రామసామి పల్లె సెక్షన్4లో నాలుగు వరుసల నేషనల్ హైవే ప్రారంభించారు. 323 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన మిర్యాలగూడ కోదాడ హైవే విస్తరణ రోడ్డును కూడా జాతికిఅంకితం చేశారు. రూ. 1165 కోట్లతో హైదరాబాద్ సికింద్రాబాద్ మధ్య ఏర్పాటు చేసిన ఎంఎంటీఎస్ ఫేజ్-2 పనులు ప్రారంభించారు. ఘట్‌కేసర్-లింగంపల్లి మధ్య ఎంఎంటీఎస్ రైలు ప్రారంభించారు. తెలంగాణ అభివృద్ధికికేంద్రం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన... రెండు రోజులు తెలంగాణ ప్రజల మధ్య ఉండటం చాలా ఆనందంగాఉందన్నారు. సంగారెడ్డి వేదికగా రూ. 7వేల కోట్లు అభివృద్ధి పనులు ప్రారంభించామని ప్రజలకు వివరించారు. ఈ ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో ఎన్నడూ లేనంతగా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగాపదేళ్లలో ఎయిర్‌పోర్టుల సంఖ్యను రెట్టింపు చేశామని వికసిత్ భారత్ దిశగా తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వివరించారు. ఇందులో భాగంగా దేశంలోనే తొలి ఏవియేషన్ సెంటర్‌ను బేగంపేటలో ఏర్పాటు చేసినట్టుతెలిపారు.

## రేవంత్‌కు ఎఫెక్టేనా..?

మొదటిపేజీ తరువాయి..



ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికవుతారు. అలాంటివారు ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలవాలి. అంతేతప్ప లంచం తీసుకొని భారత ప్రజాస్వామ్య పనితీరును నాశనం చేయకూడదని" సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది. "ప్రజా ప్రతినిధి లంచం ఎలా తీసుకుంటారు? అలా లంచం తీసుకోవడానికేనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయింది? లంచం తీసుకొని శాసనసభ లేదా లోక్ సభ లో మాట్లాడటం సరైనది కాదు. అలాంటి తాయిలాలకు అలవాటు పడి ఓటు వేయడం సరైన చర్య కాదని" సుప్రీంకోర్టు ధర్మాసనం లోని న్యాయమూర్తులు ఏఎస్ బోపన్న, ఎం ఎం సుందరిష్, జేబీ పార్దివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రా పేర్కొన్నారు.గతంలో ఓటు లేదా ప్రసంగం కోసం లంచం తీసుకున్నారని ఆరోపణలపై ఎమ్మెల్యేకు మినహాయింపు ఇస్తూ పివి నరసింహారావు కేసులో అప్పట్లో కోర్టు ఇచ్చిన తీర్పు విస్తృత పరిణామాలను కలిగి ఉందని డివై చంద్ర చూడ్ ఆధ్వర్యంలో ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే దీనిని రద్దు చేస్తున్నామని ప్రకటించింది. శాసన విధులు నిర్వర్తించేందుకు ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మినహాయింపు ఎందుకు ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. పీవీ నరసింహారావు కేసులో అప్పట్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 105/194 కు విరుద్ధంగా ఉందని చంద్రచూడ్ ఆధ్వర్యంలో ధర్మాసనం ప్రకటించింది. శాసన అధికారాలను కచ్చితంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు గుర్తుపెట్టుకోవాలని సూచించింది. అధికారం అంటే అడ్డగోలుగా వ్యవహరించడం కాదని.. అలాంటి అధికారాలు చట్టసభ కూడా ఉంటాయని స్పష్టం చేసింది. 105/194 అధికరణ సభ్యులకు విచ్చలవిడి వాతావరణాన్ని కల్పించేందుకు ప్రయత్నించిందని ధర్మాసనం అభిప్రాయపడింది. అవినీతి అనేది రాచపుండని.. శాసనసభ్యులు లంచం తీసుకోవడం పార్లమెంటరీ పనితీరును.. ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. తాము ఇచ్చిన తీర్పు రాజ్యసభ కూడా వర్తిస్తుందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొన్నది. రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఎమ్మెల్యేలు లంచం తీసుకుంటే.. అది కూడా అవినీతి నిరోధక చట్టం కిందికి వస్తుందని సుప్రీంకోర్టు ప్రకటించింది.

# ప్రజాస్వామ్యానికి పెనుముప్పు కుటుంబపాలన

మొదటిపేజీ తరువాయి..

తీరుతుంది. 17 సీట్లలో బిజెపిని గెలిపించండి. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్. మీ యొక్క ప్రేమ మీ ఆశీర్వాదాన్ని మీ నమ్మకాన్ని ఎప్పుడూ కోల్పోను. ఇది మోదీ గ్యారంటీ. మోడీ గ్యారెంటీ అంటే పూర్తి అయ్యే గ్యారంటీ. మోజీ ఏదైనా చెప్పాడంటే అది చేసి చూపిస్తాడని అన్నారు. నేను మీకు చెప్పాను మనమందరం కలిసి భారతదేశాన్ని ప్రపంచంలోనే నూతన శిఖరాలను తీసుకొని వెళ్తాను. నేడు మీరు చూస్తు న్నారు భారతదేశ నేడు ప్రపంచానికి ఆశా కిరణంగా మారి నూతన శిఖరాలను అధిరోహిస్తోంది. విదేశాల్లో తెలుగు భాషకు ఉత్తీర్ణతస్థాయి ఉంది విదేశాల్లో తెలుగువారు చాలామంది ఉన్నారు వాళ్ళని చూస్తుంటే గర్వంగా ఉంది. మిత్రులారా.. జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 376 తీసి వేస్తా మన హామీ ఇచ్చాం ఆ హామీని బిజెపి పూర్తి చేసిందా లేదా.. ఆర్టికల్ 376 పై సినిమాలు సైతం వచ్చాయి. అయోధ్యలో భగవంతుడు రామ మందిరాన్ని గౌరవంగా ప్రశాంత వాతావరణంలో నిర్మించాము. మోదీ గ్యారంటీలు అమలు అయ్యాయా? కాలేవా. ఈరోజు మీకు ఒక గ్యారెంటీ ఇస్తున్నాను.. రాసుకోండి. రాబోయే కొన్ని సంవత్సరాలలో భారతదేశాన్ని ప్రపంచానికే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించబోతున్నాను. ఈ గ్యారెంటీ కూడా అమలవుతుంది. ఎందుకంటే ఇది మోదీ గ్యారంటీ. మీకందరికీ తెలుసు దేశానికి తెలుసు మోడీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తి అయ్యే గ్యారెంటీ. మిత్రులారా.. మోడీ మీకు మీ కుటుంబానికి ఒక గ్యారెంటీ ఇస్తున్నాడు. పూర్తి చేయబోతున్నా. కాంగ్రెస్ పార్టీ దాని దాని మిత్రపక్ష పార్టీలు మోడీక, మోడీ పైన విమర్శలు చేయడానికి పరిమితమయ్యారు. ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలుసా మీకు.. వారి యొక్క అవినీతి భాండాగారాన్ని బద్దలు కొడుతున్నాను. ఎవరిపైన వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదు. జమ్ము కాశ్మీర్ నుండి తమిళనాడు వరకు ఎక్కడెక్కడ అయితే కుటుంబ పాలన కొనసాగిస్తున్న పార్టీలు ఉన్నాయో అక్కడ పార్ట్ కుటుం బాలు ఆర్థికంగా బలపడుతున్నాయి ప్రజలు దుర్భర స్థితికి చేరుకుంటున్నారని అన్నారు. కుటుంబ పాలనకు వ్యతి రేకం నేను మాత్రం. వీరి మూలంగా ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారింది. యువ నాయకత్వానికి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వడం లేదు. దేశానికి యువ నాయకత్వం ఎంతో అవసరం. తిరిగి మళ్లీ ఏమంటారు అంటే మోడీకి



పరివారే లేదంటారు.. మోడీకి కుటుంబమే లేదంటున్నారు. కుటుంబ పార్టీలకు దొంగతనం చేయడానికి లైసెన్సులు లభించాయా. ఒక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబానికి సంబంధించి 50% కుటుంబ సభ్యులు ఉన్నత పదవులు అనుభవిస్తున్నారు. మోడీకి దేశమే మొదటి ప్రధాన్యత వారికి కుటుంబమే మొదటి ప్రాధాన్యత. వారికి వారి కుటుంబమే ముఖ్యం నాకు దేశంలోని ప్రతి కుటుంబం ముఖ్యం. కుటుంబ పార్టీలు వారి కుటుంబం కోసమే పనిచేస్తున్నారు. అవసరమైతే దేశాన్ని బలి చేస్తారు. కుటుంబ పార్టీలు ఎంత అభద్రత ఉన్నాయో తెలుసా.. దేశంలో నిజమైన నాయకత్వాన్ని రాజకీయాల్లో ఇవ్వడం లేదు. కుటుంబ వాదం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోంది. దేశ ప్రజాస్వామ్యంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తు న్నాము. కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకున్నాయి. నాకు ప్రభుత్వం నుండే వచ్చే జీతాన్ని సైతం ప్రజల కోసం పార్టీ చేశాను. కుటుంబ పార్టీలు తమ నల్లధనాన్ని తెల్లదనంగా మార్చుకున్నారు. నాకు వచ్చే ప్రతి బహుమతిని దేశ కోషాగారానికి అందిస్తున్నాను.. వాటి ద్వారా వచ్చే డబ్బులు గంగ నది ప్రక్షాళనకు అందిస్తున్నానని అన్నారు. కుటుంబ వాదులు తమ ఖజానా నింపుకుంటూ తమ కుటుంబ సభ్యులను రాజకీయంగా అభివృద్ధి పరుస్తు న్నారు. నేను కుటుంబ వాది నైతే నాకు వచ్చే ప్రతి బహుమతి ఇంటికి తీసుకు వెళ్లేవాని.. కానీ నేను దేశ ప్రజల కోసం అందిస్తున్నాను. తమ నల్లదనాన్ని విదేశా ల్లోని బ్యాంకుల్లో దాచుకుంటు న్నారు. మోడీ తనకోసం ఇప్పటివరకు ఒక చిన్న గదిని సైతం నిర్మించుకోలేదు. దేశంలోని ప్రతి పేద వాడి కోసం ఇళ్లను నిర్మిస్తున్నాము ఇప్పటివరకు నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించడం జరిగింది. కుటుంబ పార్టీలు తమ వ్యక్తిగత అభివృద్ధి కోసం దేశాన్నిపరంగా పెట్టారు. ఓవర్గం తమ కుటుంబాలకు విలాస భవంతులు కట్టించారు. దేశంలోని 140 కోట్ల ప్రజలు మోడీ కుటుంబ సభ్యులు. దేశంలోని ప్రజలం దరూ. మోడీ మా కుటుంబ సభ్యుడిని ముక్త కంఠంతో చెబుతున్నారు. మేమందరం మోడీ కుటుంబ సభ్యులం. దేశంలోని ప్రతి చెల్లి ప్రతి తల్లి నా కుటుంబమే.. ఇది ఇండియా కూటమికి అర్థం కావడం లేదు. తెలంగాణ వికాసం కోసం వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం. నేడు తెలంగాణ రాష్ట్రంలో వేలకోట్ల రూపాయల మౌలిక వసతుల కల్పనకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశానని అన్నారు. మీ కలలను సాకారం చేయడమే మోడీ సంకల్పం. దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన వర్గాల ప్రజలందరూ బిజెపి వెనుకే ఉన్నారు. మేము ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడి సంక్షేమం లక్ష్యంగా అందిస్తున్నాం. దేశంలో నిర్మించిన నాలుగు ఇళ్లలో అధిక శాతం మహిళల పేర్ల పైన ఉన్నాయి. మా పథకాల్లో ఎక్కువ లబ్ధి పొందింది మహిళలే. 65 ఏళ్లలో జరగని అభివృద్ధిని గత పది ఏళ్లలో చేసి చూపించామన్నారు. పీఎం కిసాన్ సన్మానిధి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులకు అండగా నిలిచాము. తెలంగాణ సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం. టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన రక్షక కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారు. టిఆర్ఎస్ లేదా కాంగ్రెస్ రెండు కూడా రెండు కూడా ఓకే నాణానికి రెండు ముఖాలు. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య పటిష్టమైన అవినీతి బంధం ఉంది. తెలంగాణ ప్రజలకు తెలుసు, దేశం మెుత్తం తెలుసు.. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడంలో రెండు పార్టీలు సహకరించుకుంటున్నాయి. కాలేశ్వరం పేరుతో బి ఆర్ ఎస్ పార్టీ లక్షల కోట్ల రూపాయలు దోచుకుంది. కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుంది ఏమి చర్యలు తీసుకోవడం లేదు.. కాంగ్రెస్ పార్టీ మౌనం దేనికి సంకేతం. బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం భాగస్వాములయ్యారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏటీఎం గా మార్చుకుంటుంది. ఇది ఎక్కువ రోజులు కొనసాగనివ్వం. నరేంద్ర మోడీ నాయకత్వంలో సర్జికల్ స్ట్రైక్ చేస్తాం ఎయిర్ స్ట్రైక్ కూడా చేస్తామని అన్నారు. ఇందుకోసం మీ సంపూర్ణ మద్దతు లభించాలి మీ ఆశీర్వాదం కావాలి. తెలంగాణ ప్రజలందరూ అప్ కీ బార్ చార్సో బార్ అని నినదిస్తున్నారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు అందించాలని అన్నారు.



## తెరమీదకు తుమ్మిడిహట్టి

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్నప్పుడు తుమ్మిడిహట్టి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయింది. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రతిపాదించిన తుమ్మిడి హట్టి దగ్గర కాకుండా భూపాలపల్లి జిల్లా పరిధిలో మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించింది. సరిగ్గా గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగి పోయాయి. ఆ తర్వాత అన్నారం బ్యారేజ్ లో ఇసుక మేటలు వేసింది. అయితే వీటిని పరిశీలించిన కేంద్ర అధికారులు, రాష్ట్ర అధికారులు రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం పనికిరాదని తేల్చేస్తున్నారు. అందువల్లే వీటికి మరమ్మతులు నిర్వహించే కంటే.. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. మరి దీనికి కేంద్రం సహకరిస్తుందా? లేదా? అనేది తేలాల్సి ఉంది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ప్రజా భవన్ కు భారీగా తరలివచ్చిన డీఎస్సీ -08 బాధితులు




**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** ప్రజా భవన్ కు డీఎస్సీ 2008 బాధితులు మంగళవారం నాడు భారీగా తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ కోరారు. రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన సుమారు 300 మంది పైగా అభ్యర్థులు ప్రజా భవన్ కు చేరుకున్నారు. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని గుర్తు చేసారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. డీఎస్సీ 2008 కి చెందిన వెయ్యి మంది బాధితుల 15 ఏళ్ల కన్నీళ్లను తుడవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

# రాడిసన్ డ్రగ్స్‌లో ముగ్గురికి పాజిటివ్



**హైదరాబాద్,ప్రభాతసూర్యుడు :** రాడిసన్ డ్రగ్స్ పార్టీ కేసు టాలీవుడ్‌లో కలకలం రేపుతోంది.. ఈ కేసులో ముగ్గురికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. పార్టీ జరిగిన తర్వాత రోజే టెస్ట్ చేయడంతో ఈ ముగ్గురికి పాజిటివ్ గా నిర్ధారణ అయింది. యూరిన్ శాంపిల్స్‌లో మరో ఆరుగురికి నెగిటివ్ గా నిర్ధారించారు. పార్టీ జరిగిన వారం తర్వాత విచారణకు రావడంతోనే నెగిటివ్ వచ్చినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి డైట్ పాటించడంతో డ్రగ్స్ ఆనవాళ్లు కనిపించలేదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నెగిటివ్ వచ్చిన వాళ్లు డ్రగ్స్ తీసుకోలేదా.. లేదంటే దొరక్కుండా జాగ్రత్త పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో 12 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే వాళ్లలో కొంత మంది విచారణకు వెంటనే రాకుండా పలు కారణాలు చూపించి జాప్యం చేశారు. ఆ తర్వాత ఒకరి తర్వాత ఒకరు విచారణకు వస్తున్నారు. అయితే ఈలోపు తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకుని.. అధికారుల ముందు హాజరవుతున్నట్టు తెలుస్తోంది.వారం తర్వాత బ్లడ్, యూరిన్ శాంపిల్స్ ఇవ్వడంతో నెగిటివ్ వస్తున్నట్టుగా అధికారులు అనుమానిస్తున్నారు. మరి అధికారులు అనుమానిస్తున్నట్టు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే వాళ్ల రిపోర్ట్‌లు నెగిటివ్ వచ్చాయా.. లేదంటే సదరు నిందితులు డ్రగ్స్ తీసుకోలేదా.. అనేది తేలాల్సి ఉంది.అయితే, అధికారులకు దొరక్కుండా నిందితులు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హెయిర్ శాంపిల్స్‌లో బయట పడకుండా హెయిర్ డై .. గోళ్లకు పెడిక్యూర్ చేసుకుని నిందితులు విచారణకు వస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతుండటం కలకలం రేపుతోంది.

# జంపింగ్ నేతలకు బెస్టాఫ్ లక్కేనా

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. బీఆర్ఎస్ లో పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో...నేతలంతా తమ దారి తాము చూసుకుంటున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను పక్కాగా అనుసరిస్తున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నేతలంతా...పక్క చూపులు చూస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఎంపీలు బీజేపీ కండువా కప్పేసుకున్నారు. ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు పోతుగంటి రాములు, జహీరబాద్ ఎంపీ బీబీ పాటిల్... పార్టీకి రాంరాం చెప్పేశారు. వారిద్దరూ బీజేపీ కండువా కప్పుకోవడం జరిగిపోయింది. బీబీ పాటిల్‌కు జహీరాబాద్ పార్లమెంట్ స్థానం, ఎంపీ రాములు తనయుడు భరత్‌కు నాగర్‌కర్నూలు ఎంపీ సీటు కేటాయించింది. వీరిద్దరు మొదటి జాబితాలోనే టికెట్ దక్కించుకున్నారు. మరికొందరు నేతలు కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఓటమి పాలయింది. మూడోసారి అధికారంలోకి వస్తామని భావించిన గులాబీ పార్టీ అంచనాలు తలకిందులు అయ్యాయి. మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమంటూ కొందరు నేతలు లెక్కలు వేసుకున్నారు. కేసీఆర్ కూడా మూడోసారి గెలుస్తామని చెప్పడంతో...ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు ముందుకు వెనుక ఆలోచించకుండా కారు ఎక్కేశారు. గులాబీ పార్టీ ఓవర్ లోడ్ అని



తెలిసినా...అధికారంలోకి వస్తే పదవులు వస్తాయన్న ఆశతో పింక్ కండువా కప్పేసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడంతో...రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. పార్టీ అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ పదవులు అనుభవించిన నేతలు...ఒక్కొక్కరుగా మెల్లిగా కారు పార్టీకి గుడ్ చెప్పేస్తున్నారు. ఇటు కేంద్రం...అటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలలోకి నేతలు జంప్ అవుతున్నారు. ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడం...అంతకుముందు పలువురు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడంతో కారు పార్టీలో కలవరం మొదలైనట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా వలసలు ఇలాగే కొనసాగుతాయా అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో మొదలైంది. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు...వలసలు ఏ స్థాయికి చేరుకుంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు కూడా ఇతర పార్టీల్లోకి వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఎంజాయ్ చేసిన నేతలు...గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అయితే ఎంత మంది నేతలు వెళుతున్నా...బీఆర్ఎస్ హైకమాండ్ పెద్దగా స్పందించడం లేదు. దీనికి కారణాలు ఉన్నాయని సొంత పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ వీడే నేతలను బుజ్జగించాల్సిన అవసరం లేదని, అధికారం లేనప్పుడు పార్టీలో కొనసాగే ఆలోచన లేని నేతలు...బయటకు పోతే మంచిదని యోచనలో హైకమాండ్ ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇక్కడే కొనసాగాలని అనుకుంటే మంచిదని...లేదు బయటకు వెళతాం అంటే ఇంకా మంచిదంటూ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పాలని కేసీఆర్ అండ్ కో నిర్ణయించినట్లు తెలుస్తోంది

# విన్నపాలు వినవలె..

మొదటిపేజీ తరువాయి..



మొత్తం 11 అంశాలపై ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన రిక్వెస్ట్ చేశారు.

1.ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించింది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు ఇస్తాం.

2. హైదరాబాద్ మెట్రో విస్తరణ అభివృద్ధికి, అదే విధంగా మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి.

3.తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రధాని మోదీ, కేంద్రం జోక్యం చేసుకోవాలి.

4. హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలి. 2022-23లోనే కేంద్ర ప్రభుత్వం డీపీఆర్ తయారీకి రూ,3 కోట్లు మంజూరు చేసింది. రూ.7700 కోట్ల అంచనా ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలి. ఈ కారిడార్ తో అటు శ్రీశైలం వెళ్లే యాత్రికులతో పాటు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లా వరకు 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. తద్వారా దక్షిణ తెలంగాణ వైపు రవాణ మార్గాలు విస్తరిస్తాయి.

5. తెలంగాణలో నూటికి నూరు శాతం ఇంటింటికీ నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. దాదాపు 10 లక్షల కుటుంబాలకు ఇప్పటికీ నల్లా నీళ్లు అందటం లేదు. సమీపంలోని నీటి వనరుల ద్వారా గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

6. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్య, పోలీస్ కమిషనరేట్ల సంఖ్యకు అనుగుణంగా ఐపీఎస్ క్యాడర్ రివ్యూ చేయాలి. కేంద్ర హోంశాఖ 2016లో తెలంగాణకు 76 ఐపీఎస్ కేడర్ పోస్టులను మంజూరు చేసింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ, పెరిగిన జనాభాను బట్టి రాష్ట్రంలో పోలీసు అధికారుల అవసరం పెరిగింది. అత్యవసరంగా 29 పోస్టులను అదనంగా కేటాయించాల్సి ఉంది. ఐపీఎస్ క్యాడర్ రివ్యూను అత్యవసర అంశంగా పరిగణించాలి. వీలైనంత త్వరగా పోస్టులు మంజూరు చేయాలి.

7. హైదరాబాద్- రామగుండం, హైదరాబాద్ -నాగ్‌పూర్ రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వీటితో పాటు కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో 178 ఎకరాలు, 10 టీఎంసీల కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి పొన్నాల గ్రామ సమీపంలోని 1350 ఎకరాల మిలిటరీ డెయిరీ ఫామ్ ల్యాండ్స్ (తోఫెఖానా) రాష్ట్రానికి బదిలీ చేయాలి. లీజు గడువు ముగిసిన శామీర్ పేటలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ (1038 ఎకరాల) భూములను తిరిగి అప్పగించాలి.

8. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. అత్యున్నత విద్యా సంస్థలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం నెలకొల్పాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందులో భాగంగా హైదరాబాద్లో ఐఐఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్) నెలకొల్పాలి. అందుకు అవసరమైనంత స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది.

9. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నాం. 5259 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర వాటాగా రాష్ట్రానికి రావాల్సిన రూ.347.54 కోట్లను వెంటనే విడుదల చేయాలి.

10. భారత్ మాల పరియోజన జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా తెలంగాణకు ప్రయోజనంగా ఉండే ఎనిమిది ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కల్వకుర్తి-కొల్లాపూర్, గౌరెల్లి-వలిగొండ, తొర్రూర్-నెహ్రూనగర్, నెహ్రూనగర్-కొత్తగూడెం, జగిత్యాల-కరీంగర్ ఫోర్ లేన్, జడ్చర్ల-మరికల్ ఫోర్ లేన్, మరికల్-డియసాగర్ నిలిచిపోయిన టెండర్ల ప్రక్రియకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలి.

11. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో ప్రధాన పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. సెమీ కండక్లర్లు, డిస్ ప్లే మ్యానుఫ్యాక్షరింగ్ రంగంలో కొత్త శకానికి నాంది పలికేందుకు ఇండియా సెమీ కండకర్ల మిషన్లో భాగంగా కేంద్రం సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# వెళ్లే వారిని ఆపొద్దు

మొదటిపేజీ తరువాయి..




ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి అధికారం పోయిందని ఎవరు దిగులు పడొద్దని.. 100 స్పీడ్ తో 10 సంవత్సరాలు ప్రయాణం చేశామని అన్నారు. ఇప్పుడు కాస్త విరామం కోసం కార్ గ్యారేజ్ కు పోయింది. మళ్ళీ సత్తా చాటుదాం అని భరోసా కల్పించారు. "మనకు మంచే జరిగింది ఉన్న దిష్టి పోయి కేసీఆర్ విలువ ఎందో ప్రజలందరికీ తెలిసింది. కాళేశ్వరం దండగా అన్న కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు కుంగిపోతే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బదనాం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడన్నా నర్మాల ప్రాజెక్ట్ నీళ్లు నింపినారా.. నీళ్లు నింపిన ఘనత కేసీఆర్ దే. మనం ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసుకుంటుంది. చేనేత కార్మికులను కడుపులో పెట్టుకొని ఉపాధి కల్పించినం. పదేండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఎప్పుడన్నా ఒక్క మాటా అన్నమా. ఇప్పుడు అంటున్నాం సన్యాసులు, దౌర్భాగ్యులు అని. మా మీద కోపంతో నేతన్నలకు బతుకమ్మ చీరెలు ఆర్డర్ ఇవ్వడం లేదు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద బురద జల్లెందుకు చూస్తున్నారు. డిసెంబర్ 9 అన్ని హామీలు నేరవేరుస్తా అని మాట ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి తప్పారు. మన ప్రభుత్వం కేవలం 4 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయింది. అధికార ఒత్తిడిలో నేను మీకు సమయం ఇవ్వలేక పోయాను ఇప్పటి నుండి మీ కష్ట, సుఖాల్లో నేను ఉంటాను. పార్లమెంట్ ఎన్నికల్లో మనం విజయం సాధించుకుందాం. మన పార్టీ నుంచి వెళ్ళే వారు.. లేదా వెళ్ళేవారిని ఎవరు ఆపొద్దు, కొత్త నాయకత్వాన్ని ఏర్పర్చుకుందాం. గత ఐదేళ్ల కింద పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ఓడగొట్టికొని తప్పు చేసుకున్నాం మరోసారి అలాంటి తప్పు చేయద్దు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేయలేదు, మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప కరీంనగర్ కు ఈ సన్నాసి ఏం చేశారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది అయోధ్య రామమందిర పేరు మీద రాజకీయం చేస్తూ ఓట్లు దండుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారు. బండి సంజయ్ కు సవాల్ చేస్తున్నా, కరీంనగర్ పార్లమెంటును బండి సంజయ్ ఏం అభివృద్ధి చేశారో.. వినోద్ కుమార్ ఏం అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా.. చెప్పు ముస్తాబాద్ వస్తావా.. కరీంనగర్ వస్తావా?" అని బండి సంజయ్ కు సవాలు విసిరారు."ఎల్లుండి జిల్లా పోలీసు కార్యాలయం ఆఫీస్ ప్రారంభోత్సవానికి రేవంత్ రెడ్డి వస్తున్నారు అవి కట్టింది మనమే కదా. 12 తేదీన పార్లమెంట్ ఎన్నికల "కదన భేరి" కరీంనగర్ నుండి భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నాం. మీరంతా నా కుటుంబ సభ్యులు. ఎక్కడ పోగుట్టుకున్నమో అక్కడే గెలుచుకుందాం. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ అర్ ఎస్ పై ధర్నా చేయాలి. సిరిసిల్లలో ఎల్అర్ఎస్ పై ధర్నా విజయవంతం చేయాలి" అని కేటీఆర్ పిలుపు ఇచ్చారు.

# బీఆర్ఎస్, బీఎస్పీ దోస్తీ

మొదటిపేజీ తరువాయి..



కార్యాచరణ ప్రకటిస్తాం. మాయావతితో కూడా తప్పకుండా మాట్లాడుతారు కేసీఆర్. తెలంగాణ ప్రజల జీవితాలను మారుస్తుంది ఈ స్నేహం. బహుజన వర్గాల జీవితాలు తప్పకుండా బాగుపడుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలు అవుతోంది. ఈ ప్రభుత్వం పట్ల నిరుద్యోగులు సంతోషంగా లేరు. నిరుద్యోగులు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉంది. ఐకమత్యంగా ఉంటాం. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారని మాకు నమ్మకం ఉంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# కాజీపేట రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఎలా చెలరేగాయనేది తెలియరాలేదు. దీనిపై కేసు నమోదు చేశామనీ రైల్వే పోలీసులు తెలిపారు. విచారణ తర్వాత అన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. రైలు బోగీలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేరనీ.. దాంతో పెను ప్రమాదం తప్పిందని రైల్వే సిబ్బంది తెలిపారు.

# బయటపడుతున్న గొర్రెల బాగోతాలు...

మొదటిపేజీ తరువాయి..

గ్రౌండ్ రిపోర్టు లేకుండా ఇష్టానురీతిలో స్కీమ్ యూనిట్ కాస్ట్ పెంచింది. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు మోహినుద్దీన్, ఇక్రముద్దీన్. లోలోన ఎండీ మోహినుద్దీన్ 7 బోగస్ కంపెనీలను మెయింటైన్ చేస్తున్నారు.లోలోన బ్రోకర్ కంపెనీ అని తెలిసే రైతులకు గొర్రెలను పంపిణీ చేశారు వెటర్నరీ అధికారులు. లోలోనతో కుమ్మక్కై స్కీమును స్కాముగా మార్చారు వెటర్నరీ శాఖలోని ఉన్నతాధికారి ఒకరు. లోలోన కంపనీ ప్రతినిధులు అడ్రెస్ లేకుండా పరారయ్యారు. గత ప్రభుత్వ పెద్దల హస్తంతోనే లోలోన కంపెనీ గొర్రెలు కొనిస్తామంటూ ఎంట్రీ ఇచ్చారు.గొర్రెల పంపిణిలోనే నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గోర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన విషయం తెలిసిందే. ఏసీబీ లోలోన కార్యకలాపాలపై దృష్టి సారిస్తే అసలు బండారం బయటపడుతుంది. గొర్రెల కొనుగోలులో బ్రోకర్లకు వెటర్నరీ వైద్యులు ఎలా ఎంట్రీని ఇచ్చారో తెలియాల్సి ఉంది.గత ప్రభుత్వ పెద్దలైన ఇద్దరు మంత్రులతో మోహినుద్దీన్ నేరుగా సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. వెటర్నరీ ఉన్నతాధికారి సూచనలతోనే రాష్ట్రవ్యాప్తంగా లోలోన కంపెని బ్రోకర్లతోనే గొర్రెలు కొనుగోలు చేశా వెటర్నరీ వైద్యులు. గొర్లకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి తిండి, తిప్పలు లేక ఇబ్బందులు పడి గతిలేని స్థితిలో లోలోన బ్రోకర్ కంపెనీ ఇచ్చిన నాణ్యత లేని గొర్లను తెచ్చుకున్నారు గొర్లకాపర్లు.రైతులకు మెడికల్, లజిస్టిక్స్ ఇవ్వడంలోనూ భారీ కొత పడింది. రూ.100 కోట్లకు పైగా స్కామ్ జరిగిందంటూ ఆరోపణలు వస్తున్నాయి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## ఎదురు కాల్పుల్లో పోలీసు, మావోయిస్టు మృతి

**బీజాపూర్ - ప్రభాతసూర్యుడు :** ఆంధ్రా–ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో కాంకేరి జిల్లా చోటేబైథియా పోలీస్టేషన్ పరిధిలోని హిదూర్ అడవుల్లో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. మృతున్ని గుర్తించాల్సి ఉందని కాంకేర్ జిల్లా ఎస్పీ కళ్యాణ్ ఇలేసియా తెలిపారు. హిదూర్ అటవీప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు డీఆర్జీ, బీఎస్ ఎఫ్, బలగాలు భారీ ఎత్తున గాలింపు చర్యలు నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక మావోయిస్టు, ఒక పోలీసుకానిస్టేబుల్ మృతి చెందారు. కాల్పులు ముగిసిన అనంతరం సంఘటనస్థలాన్ని పోలీసులు గాలించగా ఒక ఏకే 47 తో బాటు భారీ మొత్తంలో మావోయిస్టు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు.



# సంపాదకీయమ్..

## టార్గెట్ సౌత్ వ్యూహం ఏంటీ

ఊరకరారు మహానుభావులు–అన్నట్టుగా అగ్రనాయకులు ఒక రాష్ట్రానికి వచ్చారంటే చాలా ముందు వెనుక ఆలోచిస్తారు. పైగా.. 'మీకిది–మాకది' అన్నట్టుగా మారిపోయిన రాజకీయాల్లో నాయకులు ఊరికేనే ఏమీ చేయరు. ఈ నేపథ్యంలో అత్యంత బిజీ షెడ్యూల్‌లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను పెట్టుకున్నారు. వరుసగా ఆయన మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. దీని వెనుక చాలానే వ్యూహం ఉందని అంటున్నారు పరిశీలకులు. తెలంగాణలో గత ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించుకుంది. అయితే, అనూహ్యంగా ఈ వ్యూహం సక్సెస్ కాలేదు. కానీ, అనుకున్నస్థాయి కంటే కూడా ఎక్కువ స్థానాలు గెలుచుకుని.. బీజేపీ బలపడుతోందనే సంకేతాలు పంపించింది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మొత్తం తెలంగాణ 17 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలోనూ ఎస్సీ, ఎస్టీలు ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి కీలకమైన లోక్ సభస్థానాలపై రాజకీయ పక్షాల దృష్టి ప్రధానంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటన.. పైగా ఆదివాసీలు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌లో 56 వేల కోట్ల రూపాయల అభివృద్ధిపనులకు శంకు స్థాపనలు వంటివి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కనీసంలో కనీసం.. 17 స్థానాలకుగాను 10 చోట్ల అయినా విజయం దక్కించుకుని తీరాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న దరిమిలా.. ప్రధాని పర్యటనకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఇక, ఆయన సోమవారం ఒక్కరోజుతోనే తన పర్యటనను ముగించుకోవడం లేదు. మంగళవారం మరోసారి తెలంగాణకు రానున్నారు. హైదరాబాద్ లో పలు అభివృద్ధి పనులకు మళ్లీ శ్రీకారం చుట్టనున్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో కూడా ప్రధాని పర్యటిస్తారు. ఇదంతా కూడా ఎన్నికల వ్యూహంలో భాగంగానే జరుగుతున్న పర్యటనగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడులోనూ ఈ సారి.. బలమైన పక్షంగా బీజేపీ ఎదగాలని నిర్ణయించుకుంది. ఈ రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 39 ఉన్నాయి. గత 2019 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి కేవలం ఒకే ఒక్క స్థానంలో విజయం దక్కించుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఇక్కడ బలంగా పుంజుకోవాలని భావిస్తున్న బీజేపీ.. ప్రత్యేక దృష్టి పెట్టింది. "కాశీ తమిళ సంగమం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించి.. ఇక్కడి వారిని కాశీకి తీసుకువెళ్లి విశ్వనాథుని దర్శనం చేయించడంతోపాటు.. వారితో ప్రధాని మమేకమయ్యారు. ఇక, కొన్నాళ్ల కిందట ప్రధాని మోడీ ఇక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే, ఆయన మూడోసారి కూడా వారణాసినే ఎంచుకున్నారు. రేపు ఒకవేళ.. మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని బావిస్తే.. ఆల్టర్నేట్‌గా తమిళనాడునే ఎంచుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రధాని తమిళనాడు పర్యటనకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. ఒడిశాలోనూ ప్రధాని పర్యటించనున్నారు. ఇక్కడ ఈ ఏడాది ఏపీతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. పైగా ఇక్కడ బీజేపీకి తెలంగాణలో మాదిరిగా బలమైనవాయిస్ వినిపించే నాయకులు కూడా ఉన్నారు. మరోవైపు.. అధికార బీజేడీలో నాయకత్వ పరిస్థితి డోలాయమానంలో ఉంది. సీఎం నవీన్ పట్నాయక్ వృద్ధుడు కావడం, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడం.. తమిళనాడుకు చెందిన ఓ ఐఏఎస్ అధికారినీ వీఆర్ ఎస్ తీసుకునేలా ప్రోత్సహించి ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించడం వంటి పరిణామాలు ఆసక్తిగా మారాయి. అయితే..దీనిని కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంగా ఆ గ్యాప్‌ను తమకు అనుకూలంగామార్చుకుని పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో మేలు చేకూర్చుకునే వ్యూహంతో ప్రధాని ఇక్కడ పర్యటనలకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారనేది పరిశీలకుల అంచనా. ఏదేమైనా.. మోడీ దక్షిణాది పర్యటనల వెనుక అతి పెద్ద వ్యూహమే ఉందని అంటున్నారు పరిశీలకులు.

## విద్యాశాఖ మంత్రి లేకపోవడం దురదృష్టం..



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామానికి చెందిన హర్యల వెంకట్ బోధన్ హాస్టల్ లో మృతి చెందడం పట్ల ఆమె తను బాధను వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్, వాచ్ మెన్ లేకపోవడం ఒకరు చనిపోవడం ఎనిమిది మంది విద్యార్థులపై మర్డర్ కేసు నమోదైందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా ఎనిమిది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని ధ్వజమెత్తారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, పట్టింపులేని చర్యల వల్లనే ఈ సంఘటన జరిగిందని కవిత ఆరోపించారు. సీఎం కేసీఅర్ పై పడి ఏడ్చుడే తప్ప ఈ మూడు నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదు అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు విద్య శాఖకు మంత్రి లేకపోవడం మన దురదృష్టం అని కవిత మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రివ్యూ నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు.మృతుని తల్లికి పెన్షన్, సోదరునికి ప్రభుత్వ ఉద్యోగం, 15 లక్షల నష్టపరిహారం, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖీూ మూలాలు ఉన్న రేవంత్ ప్రధాని మోడీని పెద్దన్న అనడంలో అతిశయోక్తి లేదు అని, కానీ తెలంగాణ కి బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకపోవడం పై ఎందుకు ప్రశ్నించలేదు? అని కవిత అన్నారు. రాష్ట్రంలో వరుస ఆత్మహత్యలు జరుగుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మల్లారెడ్డి ఇంజనీరింగ్ క్యాంపస్ ఆహారంలో పురుగులు

**మేడ్చల్ - ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్ శివారు మైసమ్మ గూడా లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ క్యాంపస్ లో విద్యార్థినిలు నిరసనకు దిగారు. సోమవారం రాత్రి అన్నం, ఇతర ఆహార పదార్థాల్లో పురుగులు వచ్చాయంటూ విద్యార్థినిలు క్యాంపస్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. మల్లారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యం తమకు నాణ్యమైన ఆహారం అందించట్లేదు అంటూ వాపోయారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కొద్ది రోజుల క్రితం కూడా ఇదే విద్యాసంస్థలో ఆహార భోజనంలో పురుగులు కలకలం రేపిన విషయం తెలిసిందే...

# నయా జూదంతో జనాలు గగ్గోలు



**వరంగల్, ప్రభాతసూర్యుడు :** ఇప్పుడు మన వాళ్లు ఆడే నయా జూదం ఆటలో ఓడిన వారు అడవులపాలు కాదు.. ఏకంగా తమ జీవితాలనే ఛిద్రం చేసుకుంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఇది ఎదురుపడి ఆడే ఆట కానేకాదు. ప్రత్యక్షంగా సొమ్ములు పెట్టే పనీ లేదు. కానీ బ్యాంకు ఖాతా మాత్రం ఖాళీ అవుతోంది. ఈ ఆట దెబ్బకు సర్వస్వం కోల్పోయిన ధర్మరాజులూ లేకపోలేదు. "కాయ్ రాజా కాయ్" అంటూ ఒకప్పుడు తిరునాళ్లల్లో కనిపించిన పందేలు ఇప్పుడు ఆన్లైన్ వేదికగా జడలు విప్పాయి. మొబైల్ యాప్ లలో జూదం ఆడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకునే వారు క్షణాల్లో పెద్ద మొత్తంలో నష్టపోయి దివాళా తీస్తున్నారు. అంతటితో ఆగకుండా ఆటో, నేనో తేల్చుకోవాలని పంతంపడుతున్న కొందరు అప్పులు చేసి మరీ ఆటలో కుమ్మరిస్తున్నారు. చివరికి మళ్లీ డబ్బులు పోగొట్టుకుని చేసిన అప్పులు తీర్చలేక ఉన్న ఆస్తులు అమ్మేందుకు సైతం తెగిస్తున్నారు. ఆస్తులు లేని వారు మరో మార్గం దొరక్క ఇక చావే శరణ్యమని భావించి బలవన్మరణానికి పాల్పడుతున్నారు.

ఇంకొందరు మానసిక ఆందోళనలో పడి కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్నారు.సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ గన్ మెన్ ఆన్లైన్ బెట్టింగ్ కోసం చేసిన అప్పులు తీర్చేదారిలేక, భార్యా పిల్లలను చంపి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పలువురు యువత, ఉద్యోగులు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఇదే కారణంతో కొద్ది నెలల కిందట సత్తుపల్లి నియోజకవర్గంలో ఓ పచ్చని సంసారం ఆగమైంది. ఆన్లైన్ లో బెట్టింగ్ పెట్టి సులువుగా డబ్బు సంపాదించాలనుకుంటున్న కొందరు యువకులు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూదం ఏదైనా ఆ ఊబి లోంచి బయటపడటమే ఉత్తమమని పోలీసులు, మానసిక నిపుణులు సూచిస్తున్నారు. సత్తుపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో ఉద్యోగం చేసి బాగా సంపాదించాడు. భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో జీవనం సాగించాడు. ఈ క్రమంలో సులభమైన పద్ధతిలో మరింత డబ్బు సంపాదించాలనే అత్యాశ అతని మెదడును తొలిచింది. ఇందుకు ఆన్లైన్ బెట్టింగ్ మాత్రమే సరైన వేదిక అనుకుని బెట్టింగ్ మాయలో పడ్డాడు. చివరకు తీవ్రంగా నష్టాలపాలయ్యాడు. ఆర్థికంగా నష్టపోయిన తర్వాత ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. డబ్బు పోగొట్టుకున్న విషయమై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి సత్తుపల్లికి వచ్చేశారు. అప్పటికే తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆ ఇల్లాలు.. తన ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడడం హృదయాలను పిండేసింది. పెనుబల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ మధ్య కాలంలో ఆన్లైన్, క్రికెట్ బెట్టింగుల్లో పెట్టుబడులు పెట్టి దాదాపు రూ.2.50 కోట్లు నష్టపోయాడు. పీకల్లోతు అప్పుల్లోంచి బయటపడటం కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో ఎంతో మంది యాప్ ద్వారా పందేలు కాసి తీవ్రంగా నష్టపోయారు.

బెట్టింగ్.. ప్రసుత్తం పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా 18 నుంచి 40ఏళ్లలోపు వారిని విపరీతంగా ఆకర్షిస్తున్న జాడ్యం ఇది. చెమటోడ్చి సంపాదించడానికి మొగ్గు చూపని యువత ఇలాంటి వ్యాపకాలతో కోటీశ్వరులు కావాలని కలలు కంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే కోరికతో స్నేహితుల ద్వారా ఆన్లైన్ ప్రకటనల ప్రలోభాలతో ఈ ఉచ్చులోకి దిగుతున్నారు. జూదం నిర్వాహకులు మొన్నటి ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనూ పందేలకు వేదికగా మలుచుకోవడం గమనార్హం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలుసైతం ఈ బెట్టింగ్ వేదిక మీదికి వచ్చి చేరడం గమనార్హం. 'ఏ అభ్యర్థి గెలుస్తాడు? ఏపార్టీ అధికారంలోకి వస్తుంది?' అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా బెట్టింగులు కాసినట్లు సమాచారం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్న వారికి ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగు సైబర్ నేరగాళ్లు ఎర వేస్తున్నారు. తొలుత కొంత లాభం ఆశ చూపి ఆ తర్వాత కదలకుండా ఉచ్చు బిగించి అందినకాడికి దోచేస్తున్నారు. ధనిక, పేద, మధ్య తరగతి, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, యువత అనే తేడా లేకుండా ఎవరో ఒకరు తరచూ మోసపోతూనే ఉన్నారు.బాధితుల్లో అత్యధికులు స్మార్ట్ ఫోన్ లపై గంటల కొద్దీ సమయం గడుపుతున్న వారే ఉండటం గమనార్హం. తొలుత కొంత నష్టపోతున్న ఆటగాళ్లు మళ్లీ తిరిగి పొందలేకపోతామా? అన్న ధీమాతో అప్పులు చేసి మరీ ఆటలో గుమ్మరిస్తున్నారు. సులువుగా అప్పు దొరుకుతుండటంతో ఆన్లైన్ రుణ యాప్ లను ఆశ్రయిస్తుండటం మరో ఊబిలోకి దిగుతున్నట్లు అవుతోంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ చివరికి తమను తామే కాపాడుకోలేనంత ఉచ్చులోకి వెళ్లిపోతున్నారు. అప్పులు ఇచ్చిన వ్యక్తులు వేధిస్తున్న క్రమంలో డిప్రెషన్ కు లోనవుతున్నారు. అప్పుల బాధ భరించలేక ఆస్తులు అమ్ముకున్న వారు కొందరుంటే ఆత్మహత్యలకు పాల్పడి జీవితాలను, కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్న వారు లేకపోలేదు. అయితే గుట్టుచప్పుడు కాకుండా ఆన్లైన్ లో సాగిపోతున్న ఈ నయా జూదానికి పోలీసులు సైతం ముకుతాడు వేయలేకపోతున్నారు. ఆస్తులు కోల్పోయి ఆత్మహత్యలు జరిగినప్పుడు మాత్రమే ఇవి వెలుగు చూడటం విచారకరం

# గులాబీ వలసలు ఆగేదెలా

**మొదటిపేజీ తరువాయి..**

వరకూ కళకళలాడుతూ ఉన్న తెలంగాణ భవన్ ఇప్పుడు వెలవెలబోతున్నది. నిన్న మొన్నటి వరకూ చేరికలతో కిటకిటలాడిన తెలంగాణ భవన్ ఇప్పుడు వలసన కారణంగా బోసిపోయి కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రమే కాదు పార్టీ రెండవ శ్రేణి నాయకత్వం కూడా ఏ పార్టీలో అవకాశం దొరికితే ఆ పార్టీలోకి జంప్ కొట్టేయడానికి రెడీగా ఉన్నారు.ఈ విషయంలో వారేమీ దాపరికం ప్రదర్శించడం లేదు.. బాహాటంగానే పార్టీ పట్ల తమ విముఖతను చాటుతున్నారు. క్యాడర్ పరిస్థితీ అలాగే కనిపిస్తోంది. మొదట్లో వలసలను ఆపడానికి ఏదో ఒక మేరకు ప్రయత్నించిన కేసీఆర్, కేటీఆర్ లు ఇప్పుడు తమ ప్రయత్నాలు, బుజ్జగింపులు ఫలించే పరిస్థితి లేదని అర్థం చేసుకుని మౌనంగా జరుగుతున్నది చూస్తూ ఉండిపోతున్నారు. ఓటమి తరువాత కూడా నెపం సిట్టింగుల మీదే నెట్టేసి.. వారి పట్ల ప్రజలలో ఉన్న అసంతృప్తే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమికి కారణమంటూ చెప్పుకొచ్చిన కేసీఆర్, కేటీఆర్ లకు ఇప్పుడు తత్వం బోధపడి బొమ్మ కనిపిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. అసంతృప్తి కేవలం సిట్టింగుల మీదే కాదనీ, సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహార శైలి, అహకర పూరిత వైఖరి పైన కూడానని వారికి అర్థమైనట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ కారణంగానే వచ్చే లోక్ సభ ఎన్నికలలో పోటీకి టికెట్ ఇస్తామన్నా పోటీ చేయలేం బాబోయ్ అని పారిపోయే వారి సంఖ్యే ఎక్కువ కనిపిస్తున్నదని అంటున్నారు. లీడర్లు పోయినా క్యాడర్ ను కాపాడుకోవాలని కేసీఆర్ పార్టీ నేతలకు గంభీరంగా చెబుతున్నప్పటికీ, క్యాడర్ లో పార్టీ పట్ల అసంతృప్తిని గమనించే లీడర్లు పక్క చూపులు చూస్తున్నారని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాభవాన్ని పక్కన పెట్టి కనీసం లోక్ సభ ఎన్నికలలోనైనా పుంజుకునేలా పార్టీనీ, క్యాడర్ ను సమాయత్తం చేద్దామంటే అందుకూ పరిస్థితులు సానుకూలంగా కనిపించడం లేదు. రాష్ట్రంలో ఉన్న 17 లోక్ సభ నియోజకవర్గాలకూ అభ్యర్థులను ఎంపిక చేయడమే కష్టంగా మారిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ దశలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని కనుసైగతో కంట్రోల్ చేసిన, ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా వ్యూహరచనలు చేసిన కేసీఆర్ ఇప్పుడు ఇంత డీలా పడిపోయారేమిటి? అని పరిశీలకులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పుకోలేని విధంగా ఆధారాలతో సహా చెరిగిపారేస్తున్నారు. ఈ తరుణంలో లోక్ సభ ఎన్నికలలో కనీసం కొన్ని స్థానాలలోనైనా విజయం సాధించి ఆబోరు కాపాడుకోవాలని కేసీఆర్ తహతహలాడుతున్నట్లు కనిపిస్తోంది. ఏదో విధంగా లోక్ సభ ఎన్నికలలో పుంజుకోవాలని చూస్తున్న ఆయన బీజేపీతో పొత్తుపై పార్టీ పరంగా లీకులు ఇచ్చారు. అయితే కేసీఆర్ ఈ ఎత్తుగడ కూడా ఘోరంగా విఫలమైంది. బీజేపీతో పొత్తు వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత బండి సంజయ్ ఘాటుగా బదులిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు అని ఎవరైనా అంటే చెప్పు తీసుకు కొట్టండి అంటూ ఆయన బహిరంగంగా ప్రకటించారు. దీనికి బీఆర్ఎస్ నుంచి గట్టిగా బదులిచ్చే నేతే లేకపోయారు. దీంతో బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ మాత్రమే తహతహలాడుతోందని అందరికీ తెలిసిపోయింది. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అయ్యే విధంగా లోక్ సభ ఎన్నికలలో కనీసం ఒక్క స్థానంలోనైనా విజయం సాధించి చూపండి అంటూ సవాల్ విసిరారు. అయినా కూడా కేసీఆర్ నుంచి కానీ, బీఆర్ఎస్ కీలక నేతలైన కేటీఆర్, హరీష్ రావుల నుంచి స్పందన లేదు. దీంతో పార్టీ క్యాడర్ లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరో వైపు ఎన్నికల ముందు రేవంత్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలనూ ఒకదాని వెంట ఒకటి గా అమలు చేస్తూ తనది మాటల సర్కార్ కాదు, చేతల ప్రభుత్వమని చాటుతున్నారు. తద్వారా లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ కు పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడేలా చేసుకున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజు రోజుకూ అగమ్య గోచరంగా మారిపోతోంది. లోక్ సభ ఎన్నికలలో పోటీకి అభ్యర్థులనే ఎంపిక చేసుకోలేని దయనీయ స్థితికి ఆ పార్టీ దిగజారిపోయింది.



అలాగే ఎన్నికల అజెండా కూడా ఇప్పటికీ ఖరారు చేసుకోలేని పరిస్థితిలో ఉంది. మేడిగడ్డ కుంగుబాటు, కాళేశ్వరం వైఫల్యాలు ఆ పార్టీని వదలకుండా వెంటాడుతున్నాయి. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది. ఎంతగా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఆహ్వానించినప్పుడు నిరాకరించిన బీఆర్ఎస్.. ఇప్పుడు అదే మేడిగడ్డ సందర్శనకు ముహూర్తం ఖరారు చేసింది. తన వైఫల్యాన్ని జనంలో మరోసారి భూతద్దంలో చూపే ప్రయత్నంగా బీఆర్ఎస్ మేడిగడ్డ సందర్శన కార్యక్రమాన్ని పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు.. ఏం చెప్పి ప్రజలను ఓట్లడగాలన్న విషయంలో స్పష్టత లేని అయోమయ స్థితిలో బీఆర్ఎస్ ఉంటే.. అధికార కాంగ్రెస్ కొలువుదీరిన ఈ మూడు నెలలలో అమలు చేసిన వాగ్దానాలను విస్తృతంగా ప్రచారం చేసుకోవడంతో పాటు, అధికారంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతోంది. ఇక బీజేపీకి అయితే రామమందిరం ప్రధాన ప్రచారాస్త్రంగా ఉంది. ఏ అజెండా లేకుండా ఉన్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. పార్టీ ఈ పరిస్థితిలో ఉన్నా కేసీఆర్ మౌనం వీడకపోవడంతో ఆయన నాయకత్వంపై పార్టీ నేతలే కాదు, క్యాడర్ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఇందుకు ఉదాహరణ పార్టీ నుంచి వలసలలో పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, క్యాడర్ అధికంగా ఉండడాన్ని చూపుతున్నారు. ఇక బీఆర్ఎస్ ను వీడి వచ్చిన నేతలకు బీజేపీ లోక్ సభ టికెట్లు ఇవ్వడం చూస్తుంటే ప్రజల అసంతృప్తి బీఆర్ఎస్ అధినాయకత్వం మీదా, సిట్టింగుల మీదా అన్నది స్పష్టంగా అవగతవౌతోందని అంటున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215